ప్రతి అక్షరం ప్రజాహితం

RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము. జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

సంపుటి - 02 సంచిక - 31 పేజీలు - 04 వెల - 04/- శనివారం 2 నవంబర్ 2024

# డబ్బులు కట్టకుండానే సిలిండర్ ఇచ్చేలా ఆలోచన చేస్తున్నాం

**ఉచితంగా ఇసుక ఇస్తున్న ఎన్డీయే ప్రభుత్వం**

**నాసిరకం మద్యం అమ్మితే చర్యలు తప్పవు**

**మహిళలకు ఉచిత దీపంతో మేలు చేయాలన్న సంకల్పం**

**డబ్బులు కట్టకుండానే సిలిండర్ ఇచ్చేలా ఆలోచన చేస్తున్నాం**

**విశాఖను ఆర్థిక రాజధాని చేస్తాం**

**ఉచిత దీపం పతకం ప్రారంభించిన సిఎం చంద్రబాబు**





శ్రీకాకుళంనవంబర్ 1 ఆంధ్ర ప్రగతి: ఉచితంగా ఇసుక ఇస్తున్న ఏకైక ప్రభుత్వం ఎన్డీయే ప్రభుత్వం అని సిఎం చంద్రబాబు నాయుడు పునరుద్ఘాటించారు. ఇసుక విషయంలో అక్రమాలకు పాల్పడితే పీడీ యాక్టు కింద అరెస్టు చేస్తామని కూడా హెచ్చరించారు.. మా హయాంలో నాసిరకం మద్యం ఉండదు. బెల్టు షాపులు ఉండవు. బెల్టు షాపులు పెడితే బెల్టు తీస్తానని కూడా హెచ్చరించారు. కనీవినీ ఎరుగని విజయాన్ని అందించిన ప్రజల కోసం అనునిత్యం కష్టడతాం అని అన్నారు. మహిళలు అన్ని వేళలా ఆత్మగౌరవంతో జీవించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. దీపం 2.0లో భాగంగా శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం మండలం ఈదుపురంలో ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని సీఎం చంద్రబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈదుపురంలో ఏర్పాటు చేసిన ప్రజావేదికలో సీఎం మాట్లాడారు. ప్రజలు గెలవాలి.. రాష్ట్రం నిలవాలని చెప్పిన విషయం నాకు గుర్తుంది. గ్యాస్ సిలిండర్‌కు మీరు కట్టిన డబ్బు 48 గంటల్లో రిఫండ్ అయ్యేలా చూస్తాం. సిలిండర్‌కు డబ్బు కట్టే పనిలేకుండా చేసేందుకు ప్రయత్నిస్తున్నాం. కట్టెల పొయ్యితో మహిళలు పడిన బాధలు నాకు తెలుసు. దీపం పథకం కింద సిలిండర్ ఇచ్చి మహిళల కష్టాలు తీర్చా. డ్వాక్రా సంఘాలకు మళ్లీ పూర్వ వైభవం తెస్తాం. మహిళల్ని పారిశ్రామికవేత్తలుగా మారుస్తాం అని అన్నారు.

మిగతాది 2లో...

# సినిమా చూపించే బాధ్యత నాది

**-మంత్రి నారా లోకేష్**

**-అట్లాంటాలో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ**




నవంబర్ 1 ఆంధ్ర ప్రగతి: ఇటీవల జరిగిన ఏపీ అసెంబ్లీ ఎన్నికల సమయంలో రెండు లక్షల రూపాయలు ఖర్చుపెట్టి టిక్కెట్ కొనుక్కొని వచ్చి మరీ ఓటేశారని అభినందించారు. కొందరు ఏడాదిపాటు ఏపీలోనే ఉండి సేవలందించారని మెచ్చుకున్నారు. ఎన్నికల్లో 175కి 175 అన్నవారి ముఖాలు మాడిమసైపోయాయని, ఈ గెలుపు ప్రపంచంలో ఉన్న తెలువారందరిది అని లోకేశ్ అన్నారు. ఈ మేరకు అమెరికాలో గురువారం మాట్లాడారు. ఎన్నారైలు అంటే ఎంతో నమ్మకమైన భారతీయులు అని మంత్రి నారా లోకేశ్ కొత్త అర్థం చెప్పారు. "అందరూ మిమ్మల్ని ఎన్‌ఆర్‌ఐలు అని అంటారు. కానీ నేను మాత్రం ఎప్పుడూ మిమ్మల్ని ఎంఆర్‌ఐలు అనే అనుకుంటా. కానీ ఎంఆర్‌ఐ అంటే మోస్ట్ రిలయబుల్ ఇండియన్స్. మీ జోష్, ఎనర్జీ చూస్తుంటే నేను అట్లాంటాలో ఉన్నానా?. అమలాపురంలో ఉన్నానా? అనే డౌట్ వస్తోంది. మీరు దేశాన్ని, రాష్ట్రాన్ని ప్రేమిస్తారు. అమెరికాలో ఉన్నా మీ మనసంతా రాష్ట్రం వైపే ఉంటుంది. రాష్ట్రం బాగుండాలి, అభివృద్ధి చెందాలి అని కోరుకుంటారు. అందుకే మీరు మోస్ట్ రిలయబుల్ ఇండియన్స్. సంపాదించిన రూపాయిలో 10 పైసలు సొంతగడ్డకు ఖర్చు పెడుతున్నారు" అని కొనియాడారు. అట్లాంటా సమీపంలోని కుమ్మింగ్‌లో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహాన్ని మంత్రి నారా లోకేశ్ ఆవిష్కరించారు. మిగతాది 2లో...

# సంక్రాంతిలోపు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం

**: మంత్రి జనార్దన్ రెడ్డి**

**సూపర్ సిక్స్‌లో భాగంగా పెన్షన్లు పెంచామని, దీపం పథకం ప్రారంభిస్తున్నామని వెల్లడి**

**తల్లికి, చెల్లికి న్యాయం చేయలేని జగన్‌కు మాట్లాడే అర్హత లేదన్న మంత్రి**

**కూటమి ప్రభుత్వానికి ప్రజల నుంచి సంపూర్ణ మద్దతు ఉందని వ్యాఖ్య**



ఆంధ్ర ప్రగతి బనగానపల్లె అక్టోబర్ 31: ఏపీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. సంక్రాంతి పండుగలోపు ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచితంగా ప్రయాణించే సౌకర్యం కల్పిస్తామని వెల్లడించారు. సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా ఇప్పటికే పెన్షన్లను పెంచామని, ఈరోజు నుంచి దీపం పథకం ప్రారంభిస్తున్నామని వెల్లడించారు. మిగతాది 2లో...

# అనలాగ్ స్పేస్ మిషన్‌ను ప్రారంభించిన ఇస్రో

**ఇస్రో ప్రారంభించిన తొలి భారీ అనలాగ్ మిషన్ ఇదే**

**బేస్ స్టేషన్లలో ఎదురయ్యే సమస్యలను ఎదుర్కొనేందుకు సన్నాహాలు**



న్యూఢిల్లీ, నవంబర్ 1 ఆంధ్ర ప్రగతి:: భారత అంతరిక్ష సంస్థ ఇస్రో తొలి అనలాగ్ స్పేస్ మిషన్‌ను లద్దాఖ్ లేహ్‌లో ప్రారంభించింది. హ్యూమన్ స్పేస్ ఫ్లైట్ సెంటర్, ఆకా స్పేస్ స్టూడియో, లడఖ్ విశ్వవిద్యాలయం, ఐఐటీ బాంబే, లడఖ్ అటానమస్ హిల్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ సహకారంతో ఈ మిషన్ చేపట్టింది. మిగతాది 2లో...

# ఒక్క అంగుళం భూమిని వదులుకోం

**సైనిక దళాన్ని బలోపేతం చేస్తున్నాం**

**అత్యాధునిక సైనిక జబితాలో చేర్చుతున్నా**

**: ప్రధాని మోదీ**



న్యూఢిల్లీ, నవంబర్ 1 ఆంధ్ర ప్రగతి: భారత్-చైనా సరిహద్దులో బలగాల ఉపసంహరణ నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతమున్న కేంద్ర ప్రభుత్వం దేశానికి సంబంధించిన ఒక్క అంగుళం భూమి విషయంలో కూడా రాజీపడబోమని ఆయన వ్యాఖ్యానించారు. "21వ శతాబ్దపు అవసరాలను దృష్టిలో ఉంచుకుని మనం మన సైన్యాలను, మిగతాది 2లో...

# మాది మంచి ప్రభుత్వమే.. కానీ మెతక కాదు

**ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తే ఊరుకునేది లేదు**

**శాంతిభద్రతల విషయంలో రాజీపడేది లేదు**

**వైకాపా తీరును సహించే ప్రసక్తి లేదు**

**షర్మిల రక్షణ కోరితే తప్పకుండా అండగా ఉంటాం**

**ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తూ పోతాం**

**ఏలూరు జిల్లాలో ఉచిత దీపం పథకం ప్రారంభించిన పవన్ కళ్యాణ్**



ఏలూరు, నవంబర్ 1 ఆంధ్ర ప్రగతి: గత ప్రభుత్వ హయాంలో సంక్షేమ పథకాలు సరిగా అమలు చేయలేదు.. కుటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు చేసి చూపుతోందని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. దీపం పథకం కింద ఏడాదికి 2,684 కోట్లు, ఐదేళ్లకు13,425 కోట్లు ఖర్చు చేస్తుందని తెలిపారు. దీపం ఉచిత సిలిండర్లు కోటి ఎనిమిది లక్షల మందికి ఇవ్వబోతున్నామని పవన్ కళ్యాణ్ ప్రకటించారు. ఏలూరు జిల్లా ద్వారక తిరుమల మండలం ఐఎస్ జగన్నాధపురంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దీపం పథకం ప్రారంభించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారుమిగతాది 2లో...

# తెలుగు రాష్ట్రాల పోలీసులకు 'గృహమంత్రి దక్షతా పదక్' అవార్డులు



**పటేల్ జయంతిని పురస్కరించుకుని పోలీసులకు అవార్డులు ప్రకటించిన కేంద్ర హోంమంత్రిత్వ శాఖ**

**దేశ వ్యాప్తంగా 463 మంది పోలీసులకు అవార్డులు**

**తెలుగు రాష్ట్రాలకు చెందిన ముగ్గురు ఎస్పీలతో పాటు పలువురు కానిస్టేబుళ్లకు పురస్కారాలు**

న్యూఢిల్లీ, నవంబర్ 1 ఆంధ్ర ప్రగతి: సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని ఈ ఏడాదికి గానూ 'కేంద్రీయ గృహ మంత్రి దక్షతా పదక్' అవార్డులను కేంద్ర హోంమంత్రిత్వ శాఖ గురువారం ప్రకటించింది. మిగతాది 2లో...

# డబ్బులు కట్టకుండానే సిలిండర్ ఇచ్చేలా ఆలోచన చేస్తున్నాం

(మొదటి పేజి తరువాయి)
64లక్షల మందికి పింఛను ఇస్తున్న ప్రభుత్వం మనదేనని గుర్తు చేశారు అన్ని రాష్ట్రాల కంటే మనమే ఎక్కువ పింఛను ఇస్తున్నాం అని అన్నారు. ఆర్థిక సమస్యలు ఉన్నా పథకాలు అమలు చేస్తున్నాం. ప్రభుత్వం వద్ద డబ్బు లేదు.. ప్రజలకు అండగా ఉండాలనే మనసుంది. వృద్ధులు, వికలాంగులు, ఒంటరి మహిళలకు అండగా ఉన్నాం. పింఛను మొత్తాన్ని 3 నెలలకు ఒకసారి కూడా తీసుకోవచ్చున్నారు. పింఛను ఎవరు ఆపినా నిలదీయండి.. అది మీ హక్కు. పింఛను డబ్బును ఇంటి వద్దే గౌరవంగా ఇవ్వాలని ఆదేశించామని అన్నారు. ఇకపోతే అమరావతిని మళ్లీ పట్టాలపైకి ఎక్కించామని అన్నారు. అమరావతిని మళ్లీ గాడిలో పెట్టాం. కేంద్ర ప్రభుత్వం కూడా సహకరించింది. విశాఖను ఆర్థిక రాజధాని చేస్తామన్న హామీని నిలబెట్టుకుంటామని చెప్పారు. పోలవరం కోసం రూ.990 కోట్లతో కొంత్త డయాఫ్రమ్ వాల్ నిర్మిస్తున్నాం. ఫేజ్-1 కింద కేంద్రం రూ.12,500 కోట్లు ఇచ్చిందని అన్నారు. మొన్నటి ఎన్నికల్లో తెలుగు తమ్ముళ్లు, జనసైనికులు రాజీలేని పోరాటం చేశారు. వైకాపా నేతలు ప్రజాస్వామ్య హద్దులు దాటి ఇబ్బంది పెట్టారు. బాధ్యతగల ప్రజాప్రతినిధిని.. తప్పు చేసిన వారిని వదిలిపెట్టను, రాజకీయ కక్షసాధింపులకు పోను. నాయకుడు అంటే ప్రజల మనస్సుల్లో అభిమానం ఉండాలి. సమాజం పట్ల బాధ్యత కలిగిన వ్యక్తిని నేను అని బాబు వివరించారు. విశాఖను



ఆర్థిక రాజధానిగా అభివృద్ధి చేస్తున్నాం. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను కాపాడతామని హామీ ఇచ్చాం. ఇప్పటికే రెండు.. మూడు సమావేశాలు జరిగాయి. కేంద్రం డబ్బులు కూడా ఇచ్చింది. రెండో ఫర్నేస్‌లో ఆపరేషన్ ప్రారంభమైంది. విశాఖ రైల్వే జోన్‌కు లైన్ క్లియర్ చేశాం. రేపో.. ఎల్లుండో భూమి పూజ చేస్తాం. టెక్కలి లేదా పలాసలో విమానాశ్రయం ఏర్పాటు చేస్తాం. మూలపేటలో 10వేల ఎకరాల్లో ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు చేస్తాం. మెగా డీఎస్సీ ద్వారా 16,347 ఉద్యోగాలు డిసెంబరు లోపు ఇవ్వడానికి అన్ని ఏర్పాట్లు చేశాం. పెద్ద ఎత్తున పరిశ్రమలు తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నాం. అర్హులైన అందరికీ ఇళ్లు, రేషన్‌కార్డులు, పింఛన్లు ఇస్తాం‘ అని చంద్రబాబు వివరించారు.ఒక్క అవకాశం అంటూ వచ్చి.. జగన్ రాష్ట్రాన్ని నాశనం చేశారని కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు ధ్వజమెత్తారు. చంద్రబాబు ఇచ్చిన దీపం వెలుగులను వైకాపా ప్రభుత్వం ఆర్పేసిందన్నారు. ఉద్దానం సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని సీఎం చంద్రబాబును కోరారు. ఉత్తరాంధ్ర యువతకు స్థానికంగానే ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. ఉత్తరాంధ్రకు పరిశ్రమలు తెచ్చి వలసలు అరికడతామని మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. మంత్రి అచ్చెన్నాయుడు, స్థానిక ఎమ్మెల్యే అశోక్‌తో పాటు పలువురు ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఇకపోతే పథకం శుక్రవారం ప్రారంభమైంది. దీపం 2.0లో భాగంగా ఉత్తరాంధ్రలోని శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం మండలంలోని ఈదుపురంలో లబ్ధిదారులుకు ఉచిత గ్యాస్ సిలిండర్‌ను సీఎం చంద్రబాబు స్వయంగా అందజేశారు. అనంతరం లబ్ధిదారుడి వంటింట్లోకి వెళ్లి సీఎం చంద్రబాబు గ్యాస్ స్టవ్ వెలిగించి.. టీ పెట్టారు. ఆ తర్వాత ఆ టీని పౌర సరఫరాల శాఖ మంత్రి నాందెడ్ల మనోహార్, కేంద్ర పౌర విమానాయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడుతో కలిసి సీఎం చంద్రబాబు తాగారు. మరోవైపు సీఎం చంద్రబాబు తన నివాసానికి వచ్చి స్వయంగా ఉచిత గ్యాస్ సిలిండర్ పథకంలో భాగంగా సిలిండర్ అందజేయడం పట్ల లబ్ధిదారుడి కుటుంబం ఆనందం వ్యక్తం చేసింది. మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లను 4 నెలలకు ఒకటి చొప్పున లబ్ధిదారులకు పంపిణీ చేయనున్నారు. ఇక రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు ఈ పథకాన్ని ప్రారంభించారు.

# మాది మంచి ప్రభుత్వమే..కానీ మెతక కాదు

(మొదటి పేజి తరువాయి)
ఇక్కడ స్వయంభుగా వెలసిన లక్ష్మినరసింహ స్వామిని ఎప్పుడు రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కోరుకుంటానని చెప్పారు. లక్ష్మీ నరసింహస్వామి 14 ఏళ్ల పరీక్ష పెట్టాడు.. గతంలో ఎదురైన ఓటమితో జీవితం అంధకారం అయ్యింది.. అలాంటి సమయంలో జనసైనికులతో పాటు ధైర్యం ఇచ్చింది లక్ష్మినరసింహస్వామి అని పవన్ కళ్యాణ్ అన్నారు. దీపం పథకం కేవలం వంటింట్లో వెలగడానికే కాదు.. పేదల ఆకలి తీర్చడానికి అని తెలిపారు. ఐఎస్ జగన్నాధపురం ఆలయానికి రూ.200 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టబోతున్నామని పేర్కొన్నారు. ఇచ్చిన హామీలన్నీ పక్కాగా అమలు చేస్తాం.. హామీలు అమలు చేయకపోతే జనసైనికుల ప్రేమ ఎంత బలంగా ఉంటుందో కోపం కూడా అంతే బలంగా ఉంటుందని చెప్పారు. పదవి వచ్చాక పదింతలు ఎక్కువగా కష్టపడే వ్యక్తిని అని అన్నారు. అభిమానులు సినిమా పేర్లు జపించడం కంటే భగవన్నామస్మరణ చేస్తే ఇంకా బాగుంటుంది.. సినిమాలో ఒక సరదా మాత్రమే.. సినిమాలు ఉండాలని అన్నారు. వైసీపీ చేసిన తప్పుడు విధానాల వల్ల వ్యవస్థ పాడయింది.. వైసీపీ ఓడి 11 సీట్లు మిగిలినా వాళ్ళ నోళ్లు మూతపడటం లేదు.. వైసీపీ నేతలకు చింత చచ్చినా పులుపు చావలేదు. వైసీపీకి 11సీట్లువచ్చినా విమర్శలు మానలేదు. మూడు నెలలుగా వైసీపీ నేతలకు నోరు ఎక్కువైంది. ఇది మంచి ప్రభుత్వమే కానీ, మెత్తని ప్రభుత్వం కాదు. మీకు యుద్ధమే కావాలనుకుంటే సిద్ధమే.. కానీ అభివృద్ధికి ఉపయోగపడే యుద్ధం కావాలి. ఆడబిడ్డలకు ఆపద కలిగించినా, చాలా తీవ్రంగా పరిగణిస్తాం. నేరాలు పెరిగాయి, శిక్షలు తగ్గాయి. పోలీసులకు డిజిటల్ క్రైమ్ యాక్టు తీసుకురాబోతున్నాం‘ అని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. లక్ష్మి నరసింహ స్వామి సాక్షిగా చెబుతున్న భవిష్యత్తులో వైసీపీ వాళ్ల నోటి నుంచి ఇంకేమీ రాకుండా చేస్తామని పవన్ కళ్యాణ్ అన్నారు. ఇది మంచి ప్రభుత్వమే కానీ మెతక ప్రభుత్వం కాదని



అన్నారు. వైసీపీ వాళ్ళకి యుద్ధమే కావాలంటే యుద్ధమే ఇస్తాం.. గొడవే కావాలంటే అభివృద్ధికి పాటుపడే గొడవ ఇస్తామని పేర్కొన్నారు. ఆడపిల్లల మాన, ప్రాణాలకు ఎక్కడ ఇబ్బంది కలగకుండా చూడటమే లక్ష్యమని తెలిపారు. సోషల్ మీడియాలో మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించే వారిపై కఠిన చర్యలు ఉంటాయని పవన్ సూచించారు. తాము ఎవరికీ అన్యాయంగా ఎదురు తిరగలేదు.. ఆడబిడ్డల గురించి, ఇంటి ఆడపడుచుల గురించి అసభ్యంగా మాట్లాడలేదని పవన్ కళ్యాణ్ అన్నారు. సనాతన ధర్మంపై పవన్ కళ్యాణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. సనాతన ధర్మంపై రకరకాలుగా కొంతమంది మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఈ నేలపై అందరూ నివసిస్తున్నారని.. తాను అన్ని మతాలను గౌరవిస్తానని స్పష్టం చేశారు. మన సనాతన ధర్మాన్ని, హిందూ దేవాలయాలకు వెళ్లినపుడు కొన్ని విలువలు పాటించాలని సూచించారు. ఐయస్ జగన్నాధపురం లోనే మన సనాతన ధర్మం ప్రపంచానికి దిక్సూచిగా ఉండాలని దీక్ష చేపట్టానని గుర్తుచేశారు. సనాతన ధర్మం ఉంటే తప్ప.. ఈ దేశం నిలబడదని ఉద్ఘాటించారు. హైందవ ధర్మాన్ని, హిందూ ధర్మాన్ని కించపరిచేలా సోషల్ మీడియాలో పోస్టులు పడితే, సహించేది లేదని పవన్ కళ్యాణ్ వార్నింగ్ ఇచ్చారు. సనాతన ధర్మ పరిరక్షణ విభాగాన్ని జనసేన పార్టీ తరపున ప్రారంభిస్తున్నామని తెలిపారు. ‘నారసింహ వారాహి గణం‘ సనాతన ధర్మ పరిరక్షణ పేరుతో ఏపీ, తెలంగాణాలో ప్రారంభిస్తున్నామని వెల్లడించారు. ఏపీ ఇబ్బందుల్లో ఉన్నప్పుడు.. ప్రజా హక్కులను కాలరాస్తున్న సమయంలో ప్రజల వెంట కూటమి నాయకులు ఉన్నారని చెప్పారు. ‘జగన్ ప్రభుత్వం కంటే కూటమి ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు బాగా చేసి చూపిస్తున్నాం. డబ్బు దోచుకుని, దాచుకునే నేతల్లా మనం చేయడం లేదు . ఎర్ర కండువా వేసుకుని ఎదురొడ్డి నిలిస్తే ఈ ప్రభుత్వం వచ్చింది. ఈ విజయం మీది.. అన్నారు. ‘ఏ పని అయినా అవుతుందో లేదో అధికారులతో చర్చించిన తర్వాత ప్రజలకు మాట ఇస్తాను. ప్రతీ ఏడాది నిరుద్యోగ యువతకు డీఎస్సీ విడుదల చేయాలని మంత్రివర్గ సమావేశంలో చర్చించాం అన్నారు. జగన్ సోదరి వైఎస్ షర్మిల ప్రాణాలకు రక్షణ కావాలని కూటమి ప్రభుత్వాన్ని కోరితే.. ఆమె అన్నలా కాకుండా మేము రక్షణ కల్పిస్తామని హామీ ఇచ్చాం. సంఘ విద్రోహ శక్తులు గొడవలు సృష్టిస్తే, మీరు గట్టిగా ఉండాలి. అవి కుల ఘర్షణలు అయినా, మత ఘర్షణలు అయినా పోరాడాలి. వైసీపీ పాలకులు దేశ సమగ్రతకు నష్టం కలిగించినా, మత , కుల ఘర్షణలు సృష్టిస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయి. పాఠశాలలు, కాలేజీలు, హాస్టళ్లలో ఆడబిడ్డల సంరక్షణ బాధ్యతలు పాఠశాలల మేనేజ్‌మెంట్, ప్రిన్సిపాల్స్‌వే. వైసీపీ నేతలు ఆడబిడ్డలను విమర్శించి మాట్లాడిన ప్రతీ మాట రికార్డు అవుతుంది‘ అని పవన్ కళ్యాణ్ వెల్లడించారు. ‘ వైసీపీ నేతల మీద చర్యలు తీసుకునేటప్పుడు.. వారు రోడ్డెక్కితే, కాళ్లు చేతులు విరగొట్టి మూల కూర్చోబెడతాం. మొన్నటి ఎన్నికల్లో ఈవీఎంలు మోసం చేశాయని వైసీపీ నేతలు అంటున్నారు. వైసీపీకి 151 సీట్లు వచ్చినప్పుడు ఏమీ అనలేదు. వైసీపీకి 11 సీట్లు వస్తే మాత్రం ఈవీఎంలు మోసం చేశాయంటున్నారు. కొందరు పోలీసులు విధి నిర్వహణలో సీరియస్‌గా లేరు. సరిగ్గా పనిచేయడం లేదు. ఆ అంటే ఆ ప్రభుత్వంలో కేసులు పెట్టేవారు.. ధర్మబద్ధంగా మేము చెబుతుంటే పనిచేయడం లేదు. పోలీసులకు హనీమూన్ అయిపోయింది.. సరిగ్గా పనిచేయాలి. ఐయస్ జగన్నాధపురంలో మట్టిని విచ్చలవిడిగా తవ్వేశారు.. దానిపై అధికారులను నివేదిక అడిగాను‘ అని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.

# హరి రామజోగయ్య మరో లేఖాస్త్రం



అమరావతి, నవంబర్ 1 ఆంధ్ర ప్రగతి:
గోదావరి జిల్లాల అభివృద్ధి పట్టదా అంటూ మాజీ ఎంపీ, రాజకీయ విశ్లేషకుడు చేగొండి హరి రామజోగయ్య మరో లేఖాస్త్రం సంధించారు. ఈ సారి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఉద్దేశించి లేఖ రాశారు. గోదావరి జిల్లాలో అభివృద్ధిపై అందులో ప్రస్తావించారు. అలాగే నరసాపురం - కోటిపల్లి రైల్వే లైన్, కోనసీమలో పెట్రోలియం అనుసంధాన పరిశ్రమలు, వంతెన నిర్మాణాలు, రాజమండ్రి ఎయిర్‌పోర్టుకు అంతర్జాతీయ హెూదా ఇలా పలు అంశాలను ప్రస్తావని మాజీ ఎంపీ లేఖ రాశారు. అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై పలు విమర్శలు గుప్పించారు. గోదావరి జిల్లాల అభివృద్ధి పట్ల గత వైసీపీ ప్రభుత్వంలానే నేటి ఎన్డీఏ ప్రభుత్వం కూడా అలక్ష్యం వహిస్తోందని హరిరామ జోగయ్య మండిపడ్డారు. పలు అంశాలలో గోదావరి పరివాహ ప్రాంతంలో అభివృద్ధి చేపట్టవచ్చునంటూ మాజీ ఎంపీ సూచించారు. ఉభయగోదావరి జిల్లాలలో టెంపుల్ టూరిజం, పర్యాటక రంగం అభివృద్ధి పడేలా చర్యలు తీసుకోవాలన్నారు. నరసాపురం- కోటిపల్లి రైల్వే లైన్ పూర్తి చేయడంతో పాటు నరసాపురం - మచిలీపట్నం వరకు కొత్త రైల్వే నిర్మాణ ప్రతిపాదన చేయాలన్నారు. అంతర్వేది డ్రెడ్జింగ్ హార్బర్ కోనసీమలో పెట్రోలియం అనుసంధాన పరిశ్రమలు ఏర్పాటు కావాలని తెలిపారు.

## సంక్రాంతిలోపు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం

(మొదటి పేజి తరువాయి)
ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు మహిళలకు త్వరలో ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కూడా కల్పిస్తామన్నారు. రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెంచేందుకు ఎన్నో పరిశ్రమలు తీసుకువస్తున్నామన్నారు.

**జగన్‌పై ఆగ్రహం**

వైసీపీ అధినేత జగన్‌పై మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తల్లికి, సొంత చెల్లికి న్యాయం చేయలేని జగన్‌కు తమ ప్రభుత్వంపై పోరాడే నైతిక హక్కు లేదన్నారు. ఎన్నికల్లో ప్రజలు ఆయనకు కనీసం ప్రతిపక్ష హెూదా కూడా ఇవ్వలేదన్నారు. ఇక ఆయన మాటలు జగన్ ఏం నమ్ముతారన్నారు.కూటమి ప్రభుత్వానికి ప్రజల నుంచి సంపూర్ణ మద్దతు ఉందని వ్యాఖ్యానించారు. రెండు రోజులు ఏపీలో, ఐదు రోజులు బెంగళూరు ప్యాలెస్‌లో ఉండే జగన్‌కు ప్రజల గురించి ఏం తెలుస్తుందని ఎద్దేవా చేశారు. ఆయన ఏదేదో ఊహించుకొని మాట్లాడుతున్నారని విమర్శించారు.

## సినిమా చూపించే బాధ్యత నాది

(మొదటి పేజి తరువాయి)



ఈ సందర్భంగా హెలికాప్టర్ పైనుంచి మంత్రి మీద పూలవర్షం కురిపించి ఎన్‌ఆర్ఐ టీడీపీ కార్యకర్తలు అభిమానం చాటుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో లోకేశ్ మాట్లాడుతూ.. “ప్రపంచవ్యాప్తంగా తెలుగుజాతి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన మహెూన్నత వ్యక్తి ఎన్టీఆర్ ఆశయ సాధనకు తెలుగుదేశం పార్టీ కృషి చేస్తోంది. గత ప్రభుత్వంలో చేయని తప్పునకు బాబుగారిని జైలులో బంధించారు. ప్రపంచవ్యాప్తంగా తెలుగువారంతా ఎన్‌ఆర్ఐలతో సహా రోడ్డెక్కి ఆందోళనలు చేశారు. ఆ సమయంలో మీరు ఇచ్చిన మద్దతు మాకు కొండంత బలాన్నిచ్చింది” అని నారా లోకేశ్ పేర్కొన్నారు.

**రెడ్‌బుక్‌లో రెండో అధ్యాయం మొదలు...**

ఇక వారం రోజుల అమెరికా పర్యటనలో రాష్ట్రాన్ని ప్రమోట్ చెయ్యడానికి అవిశ్రాంతంగా ఇన్వెస్టర్స్‌ని కలిశానని లోకేశ్ చెప్పారు. “నిర్విరామంగా ఇన్వెస్టర్లతో సంప్రదింపులు జరిపాను. కానీ ఈ రోజు మిమ్మల్ని చూసిన తరువాత నాకు కిక్ వచ్చింది. ఎన్‌ఆర్ఐలు కూడా సైకో జగన్ బాధితులే. రెడ్ బుక్‌లో ఒక చాప్టర్ అయిపోయింది. రెండోది ఓపెన్ అయింది. గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సహకారంతో త్వరలో మూడో చాప్టర్ తెరవబోతున్నా. అతి పెద్ద వ్యవస్థలో కొన్ని పొరపాట్లు జరుగుతుంటాయి. మా దృష్టికి తెస్తే సరిచేసుకుంటాం. మీకు ఉన్న సమస్యలు కొన్ని నా దృష్టికి తీసుకొచ్చారు. వాటిని వీలైనంత త్వరగా పరిష్కరిస్తా. తెలుగువారు ప్రపంచాన్ని శాసించేస్థాయికి ఎదగాలన్నది బాబుగారి ఆశయం. ఎన్‌ఆర్ఐలు ఏపీలో పెట్టుబడి పెట్టండి, మీకు అండగా నిలిచే బాధ్యత నాది. అభివృద్ధి, సంక్షేమాన్ని జోడెడ్ల బండిలా ముందుకు తీసుకెళ్తాం” అని మంత్రి నారా లోకేశ్ భరోసా ఇచ్చారు.

## తెలుగు రాష్ట్రాల పోలీసులకు ‘గృహమంత్రి దక్షతా పదక్’ అవార్డులు

(మొదటి పేజి తరువాయి)
దర్యాప్తు, ఫోరెన్సిక్ సైన్స్, ప్రత్యేక ఆపరేషన్లు తదితర విభాగాలలో ప్రతిభ కనబర్చిన పోలీసు సిబ్బందికి ఈ అవార్డులను అందజేస్తుంటారు. ఈ క్రమంలో దేశ వ్యాప్తంగా 463 మంది పోలీస్ సిబ్బందికి ఈ అవార్డులను ప్రకటించారు. వీరిలో ఏపీ, తెలంగాణ సహా అస్సాం, బిహార్, అరుణాచల్ ప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, కర్ణాటక, కేరళ, మధ్యప్రదేశ్, తమిళనాడు, ఉత్తరప్రదేశ్ తదితర రాష్ట్రాలు, ఢిల్లీ, జమ్మూకశ్మీర్, చండీగఢ్ తదితర కేంద్ర పాలిత ప్రాంతాలకు చెందిన పోలీసులు, సీబీఐ, సీఆర్పీఎఫ్, ఎన్ఐఏ, ఎస్పీపీ, ఐటీబీపీ వంటి కేంద్ర సాయుధ బలగాల సిబ్బంది ఉన్నారు. ఏపీ నుంచి ఇద్దరు ఎస్పీలు, తెలంగాణ నుండి ఒక ఎస్పీతో పాటు తెలుగు రాష్ట్రాలకు చెందిన పలువురు పోలీస్ కానిస్టేబుళ్లకు ఈ అవార్డులు లభించాయి.

## ఒక్క అంగుళం భూమిని వదులుకోం

(మొదటి పేజి తరువాయి)
మన భద్రతా దళాలను ఆధునిక వనరులతో బలోపేతం చేసుకుంటున్నాం. ప్రపంచంలో అత్యాధునిక సైన్యాల జాబితాలో చేర్చుతున్నాం. ఈ ప్రయత్నాలకు ఆధారం రక్షణ రంగంలో స్వావలంబన” అని నరేంద్ర మోదీ అన్నారు. గుజరాత్‌లోని కచ్ఛ్‌లో ఉన్న సర్ క్రీక్ ప్రాంతంలోని లక్కీ నాలా వద్ద బీఎస్ఎఫ్, ఆర్మీ, నేవీ, వైమానిక దళ సిబ్బందితో ఇవాళ (గురువారం) ఆయన దీపావళిని జరుపుకున్నారు. “నేడు అభివృద్ధి చెందిన దేశంగా అవతరించడమే లక్ష్యంగా వేగంగా ముందుకు సాగుతున్న వేళ మీరందరూ (సైనికులు) ఈ కలల రక్షకులు” అని మోదీ అన్నారు. కాగా తూర్పు లడఖ్ దగ్గర చైనా-భారత్ బలగాల ఉపసంహరణ ప్రక్రియ దాదాపు పూర్తవుతున్న నేపథ్యంలో ప్రధానమంత్రి మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. కాగా సరిహద్దు పర్యాటకం జాతీయ భద్రతకు సంబంధించిన అంశమని, దీని గురించి పెద్దగా చర్చించలేదని మోదీ అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ఎప్పటిలాగానే ఈ సంవత్సరం కూడా దీపావళి పండగను సైనికుల మధ్య జరుపుకున్నారు. ఇందుకోసం ఆయన ఈ రోజు (గురువారం) గుజరాత్‌లోని కచ్ఛ్‌లో సర్ క్రీక్‌లోని లక్కీ నాలా వద్ద బీఎస్ఎఫ్, ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్ సిబ్బందిని కలిశారు. ఆర్మీ యూనిఫాం ధరించి సైనికులతో గడిపారు. అక్కడున్న సైనికులకు ఆయన పండుగ శుభాకాంక్షలు తెలిపారు. సైనికులకు స్వీట్లు పంచిపెట్టారు.

## అనలాగ్ స్పేస్ మిషన్‌ను ప్రారంభించిన ఇస్రో

(మొదటి పేజి తరువాయి)
మిషన్‌లో భాగంగా ఇస్రో లేహ్‌లో ఓ స్పేస్‌ను సృష్టిస్తుంది. ఇందులో మరో గ్రహంలో పరిస్థితులు ఎలా ఉంటాయో అలాగే ఉంటాయి. దాంతో భూమికి దూరంగా ఉన్న ప్రదేశాల్లోని బేస్ స్టేషన్లలో ఎదురయ్యే సమస్యలను ఎదుర్కొనేందుకు ఇస్రో సన్నాహాలు చేయనున్నది. ఇస్రో లేహ్‌లో ప్రారంభించిన తొలి భారీ అనలాగ్ మిషన్ మిషన్ ఇదే. అంతరిక్షం, ఏదైనా ఖగోళ వస్తువు తరహాలో వాతావరణం, పర్యావరణాన్ని పోలి ఉంటుంది. నిర్ణీత ప్రమాణాలకు అనుగుణంగా శాస్త్రవేత్తలు తీర్చిదిద్దుతుంటారు. అందులో వ్యోమగాములకు శిక్షణ ఇచ్చేందుకు అవకాశం ఉంటుంది. రాబోయే రోజుల్లో భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ కీలకమైన మిషన్లు చేపట్టనున్న విషయం తెలిసిందే. ఇందులో కీలకమైన మిషన్ గగన్‌యాన్. ఇందులో మిషన్‌లో తొలిసారిగా అంతరిక్షంలోకి వ్యోమగాములను పంపబోతున్నది. ఈ పరిస్థితుల్లో అనలాగ్ మిషన్ కీలకంగా మారనున్నది. రాబోయే కాలంలో వ్యోమగాములకు శిక్షణ ఇచ్చేందుకు అవకాశం ఉంటుంది. లద్దాఖ్‌లోని వాతావరణ పరిస్థితులు కొంత వరకు చంద్రుడు, మార్స్ పరిస్థితులను పోలి ఉంటాయి. చల్లని, పొడి వాతావరణం, ఎక్కువ ఎత్తు ఉండడంతో ఇక్కడి నుంచి దీర్ఘకాలిక అంతరిక్ష మిషన్ల కోసం సన్నాహాలకు ఉపయుక్తంగా ఉండనున్నది. అనలాగ్ మిషన్‌లో పాల్గొనేవారంతా ఇతర గ్రహాలు, స్పేస్‌షిప్‌ల్లో ఉండే పరిస్థితులు అనుభవిస్తారు. భవిష్యత్‌లో ఇక్కడే అంతరిక్ష యాత్రకు సిద్ధం కానున్నారు. నిర్వహణ, మానసిక స్థితిని సైతం శాస్త్రవేత్తలు పర్యవేక్షించనున్నారు.

## మహానంది దేవాలయం

# ఏజెన్సీ ఉద్యోగుల ఇంట దీపావళి చీకట్లు..?

### -2 నెలలు పూర్తి అయిన జీతాలకు నోచుకోని ఏజెన్సీ వర్కర్స్, హోంగార్డులు.


### -కోట్లలో ఆదాయం.! కాని జీతాల్లేవ్.?

### -మా జీతాలు సార్ అని అడిగితే పనిష్మెంట్.?




ఆంధ్ర ప్రగతి మహానంది నవంబర్ 01: మహానంది దేవస్థానంలో పని చేసే ఏజెన్సీ ఉద్యోగులకు, హోంగార్డు లకు 2 నెలలు పూర్తి అయిన జీతాలు లేవని ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత నెలలో "దసరా పండుగకు జీతాల్లేవు", నేడు "దీపావళికి జీతాల్లేవు", దీపావళి సందర్భంగా కనీసం తమ పిల్లలకి టపాసులు కొనివ్వలేని స్థితిలో ఉన్నామని వాపోతున్నారు. కొందరు ఏజెన్సీ, హోంగార్డులు ఇక్కడ ఉదోగం చేయాల? వద్దా? అనే ఆలోచలో ఉన్నారని తెలుస్తోంది. ఎవరైనా మాకు జీతాలు సార్ అని అడిగితే వారికి పనిష్మెంట్ తప్పదు, కోట్లలో ఆదాయం ఉన్నా క్రింది స్థాయి ఉద్యోగులకు ఎందుకు? జీతాలు ఇవ్వలేకపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి జీతాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## మున్సిపల్ కార్మికుల ఇపిఎఫ్ ను ఖాతాలో జమ చేయాలి



ఆంధ్ర ప్రగతి ఆత్మకూరు నవంబర్ 01: ఆత్మకూరు మున్సిపల్ లో పనిచేస్తున్న దాదాపు 90మంది కి 2016నుండి 2019 వరకు పెండింగ్లో ఉండడంవల్ల కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే వారి ఖాతాల్లో ఈపీఎఫ్ అమౌంట్ జమ చేయాలనిఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎం రమేష్ బాబు అన్నారు శుక్రవారం శ్రీశైలం నియోజకవర్గం శాసనసభ్యులు బుడ్డ రాజశేఖర్ రెడ్డి కి వారి కార్యాలయం లో ఎపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్, సీపీఐ ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి ఎం.రమేష్ బాబు సిపిఐ తాలూకా కార్యదర్శి టి. ప్రతాప్, ఎపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి బిసన్న,దొరస్వామి, కటారి బాబు లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆత్మకూరు మున్సిపాలిటీలో పనిచేస్తున్న 90మంది కార్మికుల ఈపీఎఫ్ అమౌంటు 2016 నుంచి 2019 వరకు వేతనాలలో ఖట్ చేసారని,,బ్యాంకు ఖాతాకు జమ చేయలేదన్నారు. ఇప్పటికే అందులో 11 మంది కార్మికులు చనిపోవడం జరిగిందని వారి కుటుంబానికి పిఎఫ్ డబ్బులు ఇవ్వడం కుదరదని పిఎఫ్ ఆఫీసు వారు అంటున్నారన్నారు.కావున పిఎఫ్ లో జరిగిన అవకతవకలపై సమగ్ర విచారణ జరిపించి కార్మికుల ఖాతాల్లో పిఎఫ్ డబ్బులు జమ అయ్యేలా చూడాలన్నారు. కార్మికుల ఈఎస్ఐ పేపర్స్ పనిచేయకపోవడం వల్ల హాస్పిటల్లో వైద్యం కోసం వెళితే చెల్లదని చెబుతున్నారు. కావున కార్మికుల పిఎఫ్ విషయంలో ఈఎస్ఐ విషయంలో అధికారులు చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయాలని వారు ఎమ్మెల్యేను కోరారు.ఈ విషయంపై మున్సిపల్ శాఖ మంత్రి తో మాట్లాడతానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

## వీ ఆర్ ఏల సమస్యల పరిష్కారం కొరకు జరిగే ధర్నా ను జయ ప్రదం చేయండి



ఆంధ్ర ప్రగతి డోన్ నవంబర్ 01: వీ ఆర్ ఏ ల సమస్యల పరిష్కారం కొరకు సిఐటియు ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా ఈ నెల 4న నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం దగ్గర జరిగే ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిఐటియు పట్టణ కార్యదర్శి టి.శివరాం,ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం డోన్ మండల అధ్యక్ష,కార్యదర్శులు టి.రవి కుమార్,ఎ.మహేశ్వర నాయుడు,సీనియర్ నాయకుడు రామచంద్రుడు వీఆర్ఏలకు పిలుపు నిచ్చారు.ఈ మేరకు ధర్నా కార్యక్రమంలో పాల్గొనడానికి అనుమతి కొరకు స్థానిక కార్యాలయంలో శుక్రవారం తహసీల్దార్ మేడం కె.నాగమణి కి వినతి పత్రం అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ వీఆర్ఏలకు పే స్కేలు అమలు చేయాలని,చట్ట విరుద్ధమైన నైటు డ్యూటీలను రద్దుచేయాలని,వీఆర్ఓ,అటెండర్,వాచ్ మెన్,రికార్డు అసిస్టెంట్,డ్రైవర్ ఉద్యోగాలలో అర్హతలు కలిగిన వీఆర్ఏలకు ప్రమోషన్లు కల్పించాలని,నామినీలను వీఆర్ఏలుగా గుర్తించాలని డిమాండ్ చేశారు.పై సమస్యల పరిష్కారం కొరకు అనేక రకాలుగా పోరాటాలు చేసినా ప్రభుత్వాలు పరిష్కరించడం లేదన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల సందర్భంగా సమస్యలు పరిష్కరిస్తానని వీఆర్ఏలకు హామీ ఇచ్చారని ఇప్పటికైనా వాటిని వెంటనే అమలు చేసి వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.లేనియెడల ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మధురాముడు,శివ,హరి,రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలలో పెరిగిన భక్తుల రద్దీ



తిరుమల, నవంబర్ 1 ఆంధ్ర ప్రగతి: ఏడుకొండలస్వామిని దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో అన్ని కంపార్టుమెంట్లు నిండిపోయాయి. టీబీసీ గెస్ట్‌హౌస్ వరకు భక్తులు క్యూలైన్లో నిలబడ్డారు. టోకెన్లు లేని భక్తులకు 18 గంటల్లో సర్వదర్శనం అవుతుందని టీటీడీ అధికారులు వివరించారు. నిన్న స్వామివారిని 63,987 మంది భక్తులు దర్శించుకోగా 20,902 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు మొక్కుల ద్వారా సమర్పించుకున్న కానుకల ద్వారా శ్రీవారికి రూ. 2.66 కోట్లు ఆదాయం వచ్చిందన్నారు.

# ట్రాఫిక్ అవుట్ పోస్ట్ ను ప్రారంభించిన రోడ్లు భవనాల శాఖ మంత్రి మరియు జిల్లా ఎస్పీ.

### -బనగానపల్లె పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణకు ప్రజలందరూ సహకరించాలి.







ఆంధ్ర ప్రగతి బనగానపల్లె అక్టోబర్ 31: నంద్యాల జిల్లా బనగానపల్లె పట్టణంలో ట్రాఫిక్ ను నియంత్రించేందుకు ట్రాఫిక్ అవుట్ పోస్ట్ ను రాష్ట్ర రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి మరియు నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా, ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్లు భవనాల శాఖమంత్రి బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ బనగానపల్లె పట్టణంలో ట్రాఫిక్ ను నియంత్రించి ప్రజలు సురక్షితంగా గమ్యం చేరేందుకు చర్యలు తీసుకోవాలని కోరిన వెంటనే జిల్లా ఎస్పీ గారు తమ వంతుగా కృషి చేస్తామని తెలియజేసి ట్రాఫిక్ అవుట్ పోస్ట్ ను ఏర్పాటు చేయడంతోపాటు సిబ్బందిని కేటాయించడం జరిగిందని ఇది చాలా సంతోషించవలసిన విషయమని అభినందించారు. ముందుగా ట్రాఫిక్ నియంత్రించాలి అంటే ప్రజలు సహకరించాలని మీరు ఏదైనా షాప్ కు వెళ్లినప్పుడు గాని మీ యొక్క సొంత పనులపై బయటికి వచ్చినప్పుడు గాని ఇతరులకు ఇబ్బంది లేకుండా మీ యొక్క వాహనాలను రోడ్ల పైన పార్కింగ్ చేయరాదని తెలియజేశారు మరియు సురక్షితంగా మీరు వెళ్ళవలసిన గమ్యం చేరేందుకు రోడ్డు భద్రత నిబంధనలు, ట్రాఫిక్ నియమ నిబంధనలు అందరూ పాటించాలని కోరారు.జిల్లా ఎస్పి మాట్లాడుతూ బనగానపల్లె పట్టణం విస్తరిస్తూ జనసంఖ్య పెరుగుతూ నగరంగా రూపుదిద్దుకుంటున్న సందర్భంగా ప్రజలకు ట్రాఫిక్ అంతరాయం లేకుండా చేయుటకు మంత్రి సహకారంతో ట్రాఫిక్ అవుట్ పోస్టును ఏర్పాటు చేయడం జరిగిందని, పట్టణంలో ముఖ్యంగా 07 ప్రధాన కూడళ్ళు కనుగొని ట్రాఫిక్ నియంత్రణకు కృషి చేయడం జరుగుతుందని తెలియజేశారు.ట్రాఫిక్ నియంత్రణకు సిబ్బందిని నియమించడంతో పాటు ట్రాఫిక్ నియంత్రణకు కావలసిన పరికరాలను, పెట్రోలింగ్ వాహనాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తద్వారా ట్రాఫిక్ నియంత్రణకు కృషి చేయడం జరుగుతుందని తెలియజేశారు. పట్టణంలో ఎక్కడైనా ట్రాఫిక్ అంతరాయం ఏర్పడినప్పుడు 112 అనే టోల్ ఫ్రీ నంబర్ కు కాల్ కాల్ చేసిన వెంటనే ట్రాఫిక్ సిబ్బంది స్పందించి ట్రాఫిక్ క్లియర్ చేయడం జరుగుతుందని తెలియజేశారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని ,మద్యం సేవించి వాహనాలు నడపరాదని, మోటార్ సైకిల్ పై ప్రయాణించుచున్నప్పుడు హెల్మెట్ ధరించాలని, ఓవర్ లోడ్ తో వాహనాలు నడప రాదని,మోటార్ వెహికల్ చట్టాన్ని ఎవరు ఉల్లంఘించరాదని తెలియజేశారు. పట్టణం లో ట్రాఫిక్ నిబందనలు అమలులో ఉంటాయి కావున ట్రాఫిక్ రూల్స్ పాటించని వారిపై, మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపినారు.ఈ కార్యక్రమంలో రోడ్లు భవనాల శాఖ మంత్రి మరియు జిల్లా ఎస్పీ గారితో పాటు డోన్ డిఎస్పి శ్రీనివాసులు, ఇన్స్పెక్టర్లు మంజునాథ్, కృష్ణయ్య, వెంకటేశ్వరరావు, సబ్ ఇన్స్పెక్టర్లు సిబ్బంది పాల్గొన్నారు.

# తొగర్చేడు గ్రామంలో ఘనంగా "నందికి వందనం" కార్యక్రమం.!

**-మన సంస్కృతి, సాంప్రదాయాల ఔన్నత్యాన్ని ప్రపంచానికి తెలియ చేద్దాం.**

**-కార్తీక తొలి సోమవారం 4 వ తారీఖున అన్ని ప్రాంతాలలో "నందికి వందనం " కార్యక్రమం చేపట్టాలి.**

**-రైతులకు విజ్ఞప్తి చేసిన బొజ్జా దశరథరామిరెడ్డి**



ఆంధ్ర ప్రగతి తొగరిచేడు గ్రామీణ నవంబర్ 01: భారతదేశ ఆర్థిక ప్రగతికి వ్యవసాయ రంగమే చోదకం అని అందరికి తెలిసిన విషయమే. వ్యవసాయ రంగ ప్రగతి, గ్రామీణ వికాసానికి "పాడిపంటల" సాకారం తొలిమెట్టు అన్నది కూడా అందరికి తెలిసిన విషయమే. వ్యవసాయ రంగ ప్రగతికి కీలకమైన పాడిపంటల సాకారంలో నందికి విశిష్టమైన స్థానం ఉంది. అలాంటి విశిష్ట స్థానం ఉన్న "నంది" కేంద్రంగా, నవ నందుల నిలయంగా నంద్యాల ప్రాంతం కొనసాగడం ఈ ప్రాంత సామాజిక, సాంస్కృతిక ఔన్నత్యానికి తార్కాణమని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి తెలిపారు.

నంద్యాల కేంద్రంగా పనిచేస్తున్న కొన్ని సాంస్కృతిక సంస్థలు మన ప్రాంత విశిష్టతను ప్రపంచం ముందుంచే లక్ష్యంతో "నందికి వందనం" అనే కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించాయి. ఈ నేపథ్యంలో రాయలసీమలోని పలు ప్రాంతాలలో సాంప్రదాయంగా కొనసాగుతున్న సాంస్కృతిక, సామాజిక అంశాలను సమాజం ముందుంచే కార్యక్రమాలకు తొలి అడుగుగా "నందికి వందనం" కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని రాయలసీమ సాగునీటి సాధన సమితి నిర్ణయించిందని బొజ్జా ప్రకటించారు. ఈ నిర్ణయాన్ని అమలుపరిచే దిశగా గురువారం నాడు పాణ్యం మండలం తొగర్చేడు గ్రామంలో "నందికి వందనం" ప్రదర్శన కార్యక్రమం రాయలసీమ సాగునీటి సాధనా సమితి ఆధ్వర్యంలో గ్రామ కమిటీ నాయకులు ఏరువ రామచంద్రారెడ్డి, సర్పంచ్ శ్రీనివాసరెడ్డి, ఏరువ రామిరెడ్డి, మరియు రైతులు,మహిళలు నిర్వహించడం జరిగింది.

గ్రామ పెద్దలు, మహిళలు నందులకు (వృషభ రాజులు) సంప్రదాయకంగా అలంకరించి, వాటికి పూజలు నిర్వహించి తీర్థ, ప్రసాదాలను పంచారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బొజ్జా దశరథరామిరెడ్డి మాట్లాడుతూ..నందికి వందనం కార్యక్రమాన్ని సంప్రదాయబద్ధంగా ఘనంగా నిర్వహించిన తొగర్చేడు గ్రామ ప్రజలకు రాయలసీమ సాగునీటి సాధన సమితి అభినందనలు తెలుపుతోందని అన్నారు.మన సంస్కృతి, సంప్రదాయాలను గౌరవిస్తూ రైతాంగం సామాజికంగా, ఆర్థికంగా ఎదగడానికి దోహదపడుతున్న నందులను(వృషభ రాజులు) గౌరవిస్తూ ఈ సంవత్సరం కార్తీక మాసం మొదటి సోమవారం అంటే నవంబర్ 4,, 2024 న నంద్యాల జిల్లా వ్యాప్తంగా రైతాంగం "నందికి వందనం" కార్యక్రమం చేపట్టి" మన ప్రాంత విశిష్టతను సగౌరవంగా చాటవలసిందిగా రాయలసీమ సాగునీటి సాధన సమితి పిలుపునిస్తోందని బొజ్జా ప్రకటించారు.

ఈ సందర్భంగా గ్రామ కమిటీ పెద్దలు మాట్లాడుతూ.. నందికి వందనం కార్యక్రమాన్ని తొలుత తొగర్చేడు గ్రామంలో నిర్వహించాలని కోరిన బొజ్జా దశరథరామిరెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలనీ, ఆధునీకరణ పేరుతో మన సంస్కృతి, సంప్రదాయాలను మరవకుండా ఇటువంటి కార్యక్రమం ఈరోజు మా గ్రామంలో నిర్వహించడం మాకు గర్వకారణమనీ, ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాయలసీమ సాగునీటి సాధన సమితి ఉపాధ్యక్షులు వై.యన్.రెడ్డి, లాయర్ క్రిష్ణారెడ్డి, కార్యదర్శి మహేశ్వర్ రెడ్డి, కోశాధికారి వెంకటేశ్వర నాయుడు, ప్రచార కార్యదర్శి సుధాకర్ రావు, కార్యవర్గ సభ్యులు శ్రీహరి, రాఘవేంద్ర, భాస్కర్ రెడ్డి, గ్రామ నాయకులు జనార్ధన్ రెడ్డి, శివారం నాగేశ్వరరెడ్డి, రామసుబ్బారెడ్డి, నాగమణి, సరిత మరియు మహిళలు గ్రామ ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# నందమూరి నగర్ లో మౌలిక వసతులు కల్పించడంలో విఫలం



**ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 01:** నంద్యాల పట్టణ శివారులోని నందమూరి నగర్ లో సిసి రోడ్లు. వీధి దీపాలు డ్రైనేజీలు. ఏర్పాటు చేయడం లో మంత్రులు. ఎంపీలు ఎమ్మెల్యేలు. కౌన్సిలర్ లు ఘోరంగా విఫలం అయినారని సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ తెలిపారు.అనంతరం మాట్లాడుతూ నంద్యాల పట్టణ శివారు ప్రాంత మైన నందమూరి నగర్ ఏర్పడి 40 సంవత్సరములు దాటిన కూడా ఇప్పటికీ ఆ ప్రాంతం ఒక మారుమూల ప్రాంతముగా అభివృద్ధికి నోచుకోలేదు. ముఖ్యంగా నందమూరి నగర్ లోని జెండా మాన్ ఎదురుగా శివాలయం వెనక భాగాన కొన్ని రహదారులు సిసి రోడ్లు లేక చిన్నపాటి వర్షానికే వర్షపు నీరు నెలలకొద్దీ నిలబడి దోమలు. విషపురుగులతో ఆ ప్రాంత వాసులు అనేక బాధలు పడుతూ ఉంటారు. నందమూరి నగర్ అని స్వర్గీయ నందమూరి తారక రామారావు పేరు ఆ ప్రాంతానికి పెట్టి టిడిపి వారు మరచిపోయినారు. ఎన్ని ప్రభుత్వాలు వచ్చినా ఎంత మంది మంత్రులు ఎమ్మెల్యేలు కౌన్సిలర్లు వచ్చిన ఇప్పటికీ ఆ ప్రాంతం అభివృద్ధి చెందలేదు.గత ప్రభుత్వంలో ఎమ్మెల్యేగా ఉన్న శిల్పా రవి వచ్చి ఈ రోడ్లు శాంక్షన్ అయినవి అని శంకుస్థాపన చేసి స్థిలాఫలకం కూడా నిర్మించినారు కానీ రెండు నిలువు రోడ్లు వేసి ఒకవైపునే కాలువ వేసి అడ్డరోడ్లు నిలుపుదల చేసినారు. ఎన్నిసార్లు చైర్ పర్సన్ మున్సిపల్ కమిషనర్ దగ్గరకు పోయిన ఇప్పుడు వేస్తాం అప్పుడు వేస్తామని దాటవే స్తున్నారు ఇక్కడనేమో రోడ్లకు అమౌంట్ శాంక్షన్ అయిందని చెప్తున్నారు కానీ వేయడం లేదు. ఈ ప్రాంతానికి రాజకీయ నాయకులు వచ్చి మాతో ఓట్లు వేయించుకుంటారు. పన్నులు. కట్టించుకుంటారు కానీ మా సమస్యలు పట్టించుకోరు అని ఈ ప్రాంత ప్రజలు ఆవేదన చెందుతున్నారని అన్నారు. ఇప్పటికైనా మినిస్టర్ ఈ ప్రాంతంపై దృష్టి పెట్టి సమస్యలు పరిష్కరించాలని అన్నారు. నందమూరి నగర్ సిపిఐ శాఖ ఆధ్వర్యంలో ఆ ప్రాంతంలో పరిశీలించడం జరిగింది. పరిశీలించిన వారు సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ నందమూరి నగర్ సిపిఐ శాఖ కార్యదర్శి హుస్సేన్నా నాయకులు మా భాష రహిమాన్ టెంకాయల భాష మా భాష ఉన్నారు.

38వ వార్డు ప్రజలు, పద్మ షాహిద్ నరసమ్మ కృష్ణవేణి సుబ్బ లచ్చమ్మ లక్ష్మీదేవి నూర్జహాన్ నాయక్ సుధాకర్ రఫీ తదితరులు పాల్గొన్నార.

# దీపావళి కానుకగా మహిళలకు

## ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ చేసిన మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ .!

**-జిల్లాలో 4,04,670 మంది లబ్ధిదారులు. -సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోండి.**

**-రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్,నవంబర్ 01: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన దీపం 2.0 పథకం ద్వారా జిల్లాలో అర్హులైన మహిళలందరికీ ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేస్తున్నట్లు రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. శుక్రవారం నంద్యాల పట్టణంలోని మున్సిపల్ టౌన్ హాల్ ఆవరణంలో దీపం 2.0 పథకాన్ని మంత్రి లాంఛనంగా ప్రారంభించారు. జాయింట్ కలెక్టర్ సి విష్ణుచరణ్, డీఎస్ఓ వెంకట్రాముడు, మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పేద మహిళలందరికీ ఉచితంగా గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేస్తున్నామన్నారు. ప్రతి ఆర్థిక సంవత్సరం మార్చి నుండి ఫిబ్రవరి వరకు నాలుగు మాసాలకు ఒకటి చొప్పున మూడు సిలిండర్లను పంపిణీ చెయ్యనున్నట్లు మంత్రి తెలిపారు. పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు దీపం పథకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రవేశపెట్టారన్నారు. హిందుస్థాన్ పెట్రోలియం కంపెనీకి సంబంధించిన హరిహర, శివశక్తి, వినాయక, శ్రీరామ నాలుగు ఏజెన్సీలు, భారత్, ఐఓవి గ్యాస్ ఏజెన్సీల వద్ద సిలిండర్ బుక్



చేసుకున్న లబ్ధిదారులకు వెంటనే సిలిండర్లను పంపిణీ చేయాలని ఏజెన్సీలకు మంత్రి సూచించారు. ప్రభుత్వం ప్రవేశం పెట్టిన సంక్షేమ పథకాలన్నీ పేద ప్రజలందరూ చక్కగా సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద పేద లబ్ధిదారులందరికీ ప్రతి నెల 4,000 రూపాయలు చొప్పున ఉదయం 6 గంటల్లో నుండే పంపిణీ చేస్తున్నట్లు మంత్రి వివరించారు. మాట ఇచ్చిన విధంగా అన్న క్యాంటీన్లను ప్రారంభించి ఐదు రూపాయలకే రుచికరమైన మంచి భోజనాన్ని అందిస్తున్నామన్నారు. త్వరలో ఆర్టీసీ ఉచిత




బస్సులు కూడా ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. శ్రీనివాస నగర్ నుండి సంజీవనగర్ వరకు సిసి రోడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ను సూచించారు. జిల్లా కేంద్రమైన నంద్యాలను అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ స్థలాలు విక్రయాలు జరగకుండా నియంత్రించడంతో పాటు మున్సిపాలిటీకి రావాల్సిన పన్నులన్నింటిని వసూలు చేసి పట్టణ సుందరీకరణకు వినియోగించాలన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి దీపం 2.0 పథకాన్ని శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం ప్రారంభిస్తున్నారని ఇందులో భాగంగానే




4,04,670 లబ్ధిదారులకు దీపావళి సందర్భంగా ఉచిత గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేస్తున్నామన్నారు. ప్రతి కుటుంబానికి ఆర్థిక సంవత్సరంలో మూడు సిలిండర్లను పంపిణీ చేస్తామన్నారు. లబ్ధిదారులు 871.50 రూపాయలు చెల్లిస్తే సిలిండర్ డెలివరీ అయిన తర్వాత 24 గంటల నుండి 48 గంటల్లోపు లబ్ధిదారు బ్యాంక్ ఖాతాలో నగదు జమ చేయడం జరుగుతుందని జాయింట్ కలెక్టర్ వివరించారు. ఈ పథకంలో ఇబ్బందులు తలెత్తినచో 1967 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చన్నారు. నంద్యాల తాసిల్దార్ ప్రియదర్శిని, ఎంపీడీవో సుగుణశ్రీ, కౌన్సిలర్ తమీమ్ తదితరులు ప్రసంగించారు. అనంతరం లబ్ధిదారులకు గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేశారు.

# దీపావళి కానుకగా మహిళలకు

## ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేసిన మంత్రి బీసీ ..!

**-రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక వసతులు శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి.**






ఆంధ్ర ప్రగతి బనగానపల్లె/నంద్యాల, నవంబర్ 01:

ఆంధ్రప్రదేశ్ లో మహిళలకు దీపం పథకం కింద వంటగ్యాస్ సిలిండర్ల పథకానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడే ఆద్యుడని రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక వసతులు శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి కొనియాడారు. రెండు దశాబ్దాల క్రితమే దీపం పథకం ద్వారా మహిళలకు పొగరహిత వంట గ్యాస్ ను అందించడంతో పాటు, మహిళల వంట ఇంటి కష్టాలకు చెక్ పెట్టిన ఘనత సైతం ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. దీపావళి కానుకగా మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీలో భాగంగా దీపం - 2 పథకంను శుక్రవారం బనగానపల్లె పట్టణంలో జ్యోతి ప్రజ్వలన చేసి మంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల హామీలో భాగంగా ఉచిత వంట గ్యాస్ సిలిండర్ల పంపిణీని కలెక్టర్ తో కలిసి, మహిళలకు మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల్లో భాగంగా ప్రతి పథకాన్ని అమలు చేస్తోందని...ఇందులో భాగంగా దీపావళి కానుకగా మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. మహిళలు ఆత్మగౌరవంతో, ఆర్థిక స్వేచ్ఛతో జీవించాలనే ఆలోచనతోనే అప్పట్లోనే ఈ పొదుపు సంఘాలు, డ్వాక్రా గ్రూపులను ఏర్పాటు చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుదేనన్నారు. నాడు చంద్రబాబునాయుడు దీపం పథకం కింద గ్యాస్ స్టవ్ లు అందిస్తే, నేడు అది ఉచిత గ్యాస్ ల పంపిణీ వరకు వచ్చిందన్నారు. ఇప్పుడు ఒక్కో కుటుంబానికి గ్యాస్ సిలిండర్ల పంపిణీ ద్వారా రూ. 3 వేల నుంచి రూ. 4 వేల వరకు ఆదా అవుతుందని మంత్రి అన్నారు. గ్యాస్ సిలిండర్ల బుకింగ్ కు రాష్ట్ర ప్రభుత్వం దాదాపు 3 నెలల సమయం ఇచ్చిందని, ఎవ్వరూ కూడా తాము వెంటనే





బుక్ చేసుకోకపోతే, గ్యాస్ సిలిండర్ కోల్పోతామని ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి అన్నారు. సిలిండర్ బుకింగ్ సమయంలో చెల్లించిన నగదు.. 48 గంటల్లో మీ ఖాతాల్లో పడతాయని తెలిపారు.జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ నూతన ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత పెన్షన్ మొత్తాన్ని లబ్ధిదారులకు 3000 నుండి 4000 రూపాయలు పెంచడం, వికలాంగులకు 6000 రూపాయలు, వైద్య చికిత్స పొందుతున్న బాధితులకు 10 వేలు, 15 వేల రూపాయలను ప్రతి నెల ఒకటో తేదీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం పంపిణీ చేస్తున్న ఉచిత గ్యాస్ సిలిండర్లను సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. అనంతరం ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ సరఫరా కోసం సిలిండర్ల ఆటోను జెండా ఊపి ఈ సందర్భంగా మంత్రి, కలెక్టర్ ప్రారంభించారు.

# దీపావళి రోజున ఇద్దరి జీవితాల్లో

## వెలుగులు నింపిన కొవ్వూరు ప్రసాద్

**-రెడ్ క్రాస్, ఆయుష్ యోగ సేవా సమితి ఆధ్వర్యంలో నేత్రాల సేకరణ.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ నవంబర్ 01: నంద్యాల పట్టణం భరతమాత గుడి సందులో యోగ సెంటర్ ఎదురుగా నివసిస్తున్న కొవ్వూరు ప్రసాద్ ఆకస్మికంగా మృతితో వారి కుమారుడు పార్థసారథి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆర్గాన్ డొనేషన్ మోటివేషన్ కోఆర్డినేటర్ కండె ఆనంద్ గురూజీకి విషయం తెలుపగా, ఆనంద్ నేత్రదానం గురించి వారికి వివరించి కుటుంబ సభ్యులను ఒప్పించారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఐ బ్యాంకు సిబ్బంది కొవ్వూరు ప్రసాద్ నేత్రాలను సేకరించారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ దస్తగిరి పర్ల మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో దాదాపు 18 మందికి నేత్రదానంపై అవగాహన కల్పించామని, ఇప్పటివరకు ప్రసాద్ నేత్రాలతో కలిపి 10 మంది నేత్రాలను సేకరించడం జరిగిందన్నారు. ఆర్గాన్ డొనేషన్ మోటివేషన్ కోఆర్డినేటర్ ఖండే ఆనంద్ గురూజీ మాట్లాడుతూ ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి నేత్రదానంపై ప్రజలకు అన్ని విధాలా అవగాహన కల్పించి తమకు సహకరిస్తామని హామీ ఇచ్చారని, జిల్లా వ్యాప్తంగా ఎంపీ శబరి సేవలను వినియోగించుకుంటామన్నారురెడ్ క్రాస్ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఉస్మాన్ బాషా మాట్లాడుతూ సర్వేంద్రియానం నయనం ప్రధానం, మన దేశంలో ఇప్పటికీ చాలా మందికి కంటి చూపు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, ప్రతి ఒక్కరు నేత్ర దానము చేసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు ప్రసాద్ కుటుంబసభ్యులు, యోగ సభ్యుడు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



కొవ్వూరు ప్రసాద్

# పవన్ కోసం వారాహి సైకిల్ యాత్ర.

ఆంధ్ర ప్రగతి మహానంది అక్టోబర్ 31: ఆదోని మండలం నుంచి సాగిస్తున్న వారాహి సైకిల్ యాత్ర మహానంది మండలం గాజులపల్లి కు చేరుకుంది. గురువారం జనసేన పార్టీ వీర మహిళ రాజేశ్వరి యాదవ్ మాట్లాడుతూ.. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను కలవడానికి కర్నూలు జిల్లా ఆదోని మండలం నుంచి మంగళగిరి వరకు సైకిల్ పై ప్రయాణం సాగిస్తున్నారన్నారు. నంద్యాల జనసేన పార్టీ 9వ వార్డు ఇన్చార్జి సంగా జయంతి ఆమెకు బస ఏర్పాటు చేశారని తెలిపారు. మంగళవారం నుంచి వారాహి సైకిల్ యాత్ర ప్రారంభించారని తెలిపారు.నంద్యాల నుంచి గిద్దలూరు వరకు నంద్యాలకు చెందిన జనసేన పార్టీ సైనికులు వెంకటేశ్వర్లు, మనోదీప్ గిద్దలూరు వరకు ఆమె నిర్వహించే వారాహి సైకిల్ యాత్ర కు తోడుగా రావడం జరుగుతుందన్నారు. జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాజకీయాల్లో నూతన వరవడిని సృష్టిస్తూ,ప్రజల పాలనలో మన్నలు పొందుతున్నారన్నారు. సైకిల్ పై మహిళ ఇంత దూరం ప్రయాణం చేయడం అభినందనీయమని జనసేన నాయకులు, అభిమానులు తదితరులు అభినందనలు తెలుపుతున్నారు.



# కార్మికవర్గ హక్కుల కోసం పోరాటం

ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 01: భారత దేశ నిర్మాణ%శీ% కోసం చారిత్రక త్యాగాలు చేసిదేశంలో కార్మిక చట్టాలు ఏఐటీయూసీ పోరాట ఫలితంగా నే ఏర్పడ్డాయి.అటువంటి పోరాటాల చరిత్ర కలిగిన ఏఐటీయూసీ 105 వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఏఐటియుసి పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు అధ్యక్షతన జిల్లా కేంద్రమైన సిపిఐ కార్యాలయం వద్ద ఏఐటీయూసీ జండా ఆవిష్కరణ సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్ ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు కే ప్రసాద్.ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి సోమన్న. ఏఐటీయూసీ పట్టణ అధ్యక్షుడు భూమని శ్రీనివాసులు. పాల్గొన్నారు.



1920 అక్టోబర్ 31 తేదీన బొంబాయి నగరంలో ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు లాలా లజపతిరాయ్ అధ్యక్షతన ఏఐటీయూసీ ఆవిర్భవించిందని దేశవ్యాప్తంగా 16. 17 గంటల పని విధానాన్ని అమలు జరుగుతుంటే వాటికి వ్యతిరేకంగాఉద్యమిస్తున్న రోజులలో కార్మిక హక్కుల కోసమే కాక దేశ స్వాతంత్రం కోసం అనేక పోరాటాలు ఘనత దక్కుతుంది అని కొనియాడారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక రంగానికి తూట్లు పొడుస్తూ 44 కేంద్ర కార్మిక చట్టాలను 4 భాగాలుగా విడదీసి కార్మిక రంగానికి ద్రోహం చేస్తున్నదని మరోవైపు అనేక ప్రభుత్వ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తూ అంబానీ అదానీలకు అమ్ముతూ కార్మికులకు తీరని అన్యాయం జరుగుతుందని రాష్ట్రంలో అనేక త్యాగాలతో సాధించుకున్న విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేటీకరణ చేసేందుకు కుట్ర చేసి వేలాది మంది కార్మికులను రోడ్డుపాలు చేస్తుందని వాటికి వ్యతిరేకంగా ఏఐటిసి ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహించేందుకు సంసిద్ధమని అన్నారు.